

# అస్తమించని రవి

ఒక ఉద్యమవీరుడి ఊపిరియాత్ర

ఖాదర్ మొహియుద్దీన్

# అస్తమించని రవి

ఒక ఉద్యమవీరుడి ఊపిరియాత్ర

ఖాదర్ మొహియుద్దీన్

నారాయణమ్మ ప్రచురణలు

వెంకటాపురం - అనంతపురం - హైదరాబాద్

# asthaminchani ravi

oka udyamaveerudi uupiri yaathra - a biography of paritala ravi

By

Khadar Mohiuddeen

Copy right © Khadar Mohiuddeen

Cover Painting and designed by Sriram Kaaranki

First Published By Narayanamma Prachuranalu
on 24th of January 2007

Composed by Experts Graphics, Hyderabad

Printed at Tummala Printers,Hyderabad - 15.

Copies Available at all the Leading book shops
in Andhra Pradesh

and

Narayanamma Prachuranalu
Road No - 9. Film Nagar,Hyderabad
Ph. 040-2354 7070

Price : Rs.100



# ఒక చిన్న మనవి...

ఒకరోజు ఉన్నపళంగా బయలుదేరి రమ్మని గద్దరన్న ఇంటి నుంచి పిలుపు వచ్చింది. తన తండ్రి శ్రీరాములు గారి జీవిత కథ ఆధారంగా చలనచిత్రం నిర్మించాలని వచ్చిన పరిటాల రవిని పరిచయం చేశాడు. ఆ మరుసటి వారమే దర్శకుడు శంకర్‌తో కలిసి సినీమా కథ సమాచారం కోసం శ్రీరాములు గారు ఉద్యమ నిర్మాణం కోసం పనిచేసిన ప్రాంతాలన్నీ తిరిగాను. ఏ ముహూర్తాన గద్దరన్న పరిటాల రవిని పరిచయం చేశాడో గానీ, ఆ తర్వాత నేను పూర్తిస్థాయిలో రవి మనిషిగా మారిపోయాను.

సినీమా పని ఏడాదిలోనే పూర్తి అయిపోయినా రవితో స్నేహం మాత్రం చివరి వరకూ కొనసాగింది.

తన ఇష్టాయిష్టాలతో ప్రమేయం లేకుండా పద్మవ్యూహంలోకి దిగిన వీరాభిమన్యుని వంటి వాడు పరిటాల రవీంద్ర. చిన్నతనం నుంచీ అనుక్షణం రణరంగ సమానంగా కొనసాగుతూ వచ్చిన అతని జీవితాన్ని అర్థం చేసుకోవటం అంత సులభం కాదు. అనేకానేక వివాదాలతో ముడిపడివున్న అతని వ్యక్తిత్వం అనేక రకాల అపార్థాలకూ అవకాశం కల్పించింది.

రవికి వుంటే బద్ధ శత్రువులు లేదా అత్యంత ఆప్తమిత్రులు. అంతే తప్ప మధ్యేమార్గం అనుసరించే మానవ సంబంధాలు అతనికి అసలు లేనే లేవు.

ఫ్యాక్షనిజాన్ని ఎదిరించి నిలబడిన రవి మీద ఫ్యాక్షనిస్టు అనే ముద్ర పడటానికి ఎక్కువ కాలం పట్టలేదు. తాను ఫ్యాక్షనిస్టుని కాదని లోకం ముందు నిరూపించుకునే ప్రయత్నాలు ప్రారంభించాడు. రవి విషయంలో ఆమాత్రం

కూడా ఓపిక పట్టలేకపోయింది జీవితం. ఆ లోటును తీర్చటం కోసం చేసిన ఒక చిన్న ప్రయత్నమే ఈ పుస్తకం.

సునీతమ్మతోపాటు రవి కుటుంబసభ్యులందరికీ ఈ పుస్తకం విషయంలో నా మీద పూర్తి నమ్మకం ఉంది. అయితే, ఆ నమ్మకాన్ని ఎంతవరకు నిలుపుకోగలిగానన్నది పాఠకులు తేల్చవలసిన అంశం.

రవి పిల్లలు శ్రీరామ్, స్నేహలత, సిద్ధార్థ, రవి చిన్న చెల్లెలు శైలజ,బావ కృష్ణారావులు, వారి పిల్లలు మౌనిక, శ్రీహర్ష అనుక్షణం నా అవసరాలను గమనిస్తూ సేవ చేశారు. రవి పెద్ద చెల్లెలు ఉషకి పుస్తకం విషయంలో చాలా స్పష్టత ఉంది. ఈ పుస్తకానికి తొలి పాఠకురాలిగా ఉష అందించిన సహకారం విస్మరించటానికి వీలు లేనిది. తగినంత వ్యవధి వుండివుంటే ఈ పుస్తకం మరింత మెరుగ్గా వచ్చి వుండేదనటంలో ఎలాంటి సందేహం లేదు. పునర్ముద్రణకు ముందు సాధ్యమైనంత సమగ్రంగా పుస్తకాన్ని తీర్చిదిద్దగలనని సవినయంగా మనవి చేసుకుంటున్నాను.

శ్రీరాములయ్య సినీమా కోసం సేకరించిన సమాచారం చాలా వరకు ఉపయోగపడింది. రవికి సంబంధించినంత వరకూ దినపత్రికల్లో వచ్చిన వార్తల మీదనే ఎక్కువగా ఆధారపడటం జరిగింది.

సమాచార సేకరణ విషయంలో సాయం అందించిన మిత్రులు, పెద్దలు ఎందరో ఉన్నారు. అందరికీ పేరుపేరునా వందనాలు.

పుస్తకానికి పేరు పెట్టి దీవించిన ప్రఖ్యాత కవీ, పాత్రికేయులూ దేవిప్రియ గారిని తలచుకోవటం నా విధి.

పరిటాల రవి అభిమానులు ఆంధ్ర దేశంలోనే కాదు, ప్రపంచ వ్యాప్తంగా కూడా అసంఖ్యాకంగా వున్నారన్న వాస్తవం నాకు అనుభవ పూర్వకంగా తెలుసు. అయితే పరిటాల రవిని కరడు గట్టిన ఫ్యాక్షనిస్టు అని బలంగా విశ్వసించే వారూ వున్నారు. వారిలో ఏ ఒక్కరైనా సరే, ఈ పుస్తకం చదివి తమ అభిప్రాయాన్ని మార్చుకుంటే నా రచన సార్థకమైనట్లేనని తలుస్తాను. ప్రశాంతత అనే మాటకు అసలు తావే లేని రవి జీవితంలోని విషాదాన్ని అర్థం చేసుకుని కనీసం ఏ ఒక్కరి కళ్ళైనా చెమర్చగలిగితే అదే నేను నా స్నేహితునికి ఘటించే నిజమైన శ్రద్ధాంజలి అని అనుకుంటాను.

– రచయిత

# 1

పెనుకొండ ఉప ఎన్నిక.

తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పరిటాల సునీత పేరు ఖరారయింది.

పరిటాల అభిమానులు, టిడిపి కార్యకర్తల్లో ఉత్సాహం వెల్లువెత్తింది.

పదమూడవ తేదీన నామినేషన్ !

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత జరుగుతున్న పరిణామాలను బట్టి చూస్తే, పెనుకొండలో పోలింగ్ ప్రశాంతంగా జరగనిస్తారా లేదా అన్నది రాష్ట్రవ్యాప్తంగా అందరినీ వేధిస్తున్న సందేహం!

చూస్తూ చూస్తుండగానే మే పదమూడవ తేదీ రానే వచ్చేసింది.

పెనుకొండ ఆర్డీవో కార్యాలయం పరిసరాల్లో భారీ పోలీసు బందోబస్తు. ఉదయం ఎనిమిది గంటలనుంచే పరిటాల అభిమానులు రావడం ప్రారంభమయింది. అంతా పెనుకొండ ఆర్డీవో కార్యాలయం దగ్గరికి చేరుకుంటున్నారు. వాహనాలన్నీ చెక్‌పోస్ట్ దగ్గరే నిలిపి వేస్తున్నారు.

సమయం పదకొండున్నర గంటలు కావస్తోంది.

అప్పటికే వేలాది మంది తెలుగుదేశం కార్యకర్తలు అక్కడికి చేరుకున్నారు. జనం యింకా వస్తూనే ఉన్నారు. ఆర్డీవో కార్యాలయం పరిసరాల నుంచి జనం అంతా దూరంగా వెళ్ళిపోవాలని పోలీసులు ఆదేశించారు. అయినా జనం కదలటం లేదు. అక్క నామినేషన్ వేయటం

కళ్ళారా చూడాలని నినాదాలు చేస్తున్నారు.

మీరు గనుక సహకరించకపోతే మీ పార్టీ అభ్యర్థి సునీతను అరెస్ట్ చేయాల్సి వస్తుందన్నారు పోలీసులు.

జనం రెచ్చిపోయారు.

మా అన్నను చంపింది గాక మా అక్కను నామినేషన్ వేయనీయకుండా అరెస్టు చేస్తారా అంటూ నిలదీశారు.

పరిటాల రవి హత్య అనంతరం అప్పటివరకూ కనీసం నాలుగయిదు సార్లు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకీ, పోలీసులకీ మధ్య ఘర్షణ వాతావరణం నెలకొన్నది. ప్రతిసారీ జనందే పైచేయి అవుతూ వస్తోంది. పోలీసుల అహం బాగా దెబ్బతిని ఉంది.

పోలీసులకీ, ప్రజలకీ మధ్య ఘర్షణ ఏర్పడే పరిస్థితి మళ్ళీ ఎదురయింది.

నామినేషన్ రోజునే భీతావహ వాతావరణాన్ని సృష్టించి, పరిటాల సునీత వెంట తిరగడానికి కూడా జనం భయపడేలా చేయాలనే పథకంతో కొందరు వ్యక్తులు జనంలో కలిశారు. పోలీసుల మీదికి రాళ్ళు, సీసాలు విసిరారు.

పోలీసులు పదిరౌండ్లు గాలిలో కాల్పులు జరిపారు.

జనం రాళ్ళు రువ్వడం ఆపలేదు.

ప్రజలకీ, పోలీసులకీ మధ్య యుద్ధం ప్రారంభం అయింది.

పోలీసులు పదకొండు గంటల యాభై నిముషాలకు జనం మీదికి విచక్షణా రహితంగా కాల్పులు జరిపారు.

ఆరుగురు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు.

ఉద్దేశ్యపూర్వకంగా కొన్ని ఆరాచకశక్తులు కురిపించిన రాళ్ళ వర్షానికి రూరల్ ఎస్సై కుళ్ళాయప్ప ప్రాణాలు కోల్పోయాడు.

పెనుకొండ రక్తసిక్తమయింది.

సునీత గంటల 1.45 నిముషాలకు నామినేషన్ వేయాలి.

తెలుగుదేశం అగ్రనాయకులతో పాటు ఆమె ఆర్డీవో కార్యాలయానికి చేరుకునేసరికి గం॥ 12.45 నిముషాలు అయింది.

మరుసటి రోజు పార్లమెంటు ఉభయసభల్లోనూ పెనుకొండ ప్రతిధ్వనించింది.

భాష్పవాయువు, లాఠీఛార్జి, కాల్పులు, మరణాలు – ప్రజల అభిమానాన్నీ, పట్టుదలనీ, నిబద్ధతనీ ఏదీ నిలువరించలేకపోయింది.

న్యాయస్థానం జోక్యంతో పోలింగ్ ప్రశాంతంగా జరిగింది.

పరిటాల సునీత అఖండ విజయం సాధించింది.

పెనుకొండ ఎప్పటిలాగే పరిటాల కుటుంబానికి అండగా నిలబడింది.

పరిటాల సునీత విజేతగా నిలిచింది !!

పరిటాల సునీత అప్పటివరకూ కేవలం ఒక అతి సామాన్యమైన ఇల్లాలు. రాజకీయాల గురించి ఓనమాలు కూడా తెలియని ఒక మామూలు మహిళ. అయినా సరే ఆమెకోసం ప్రజలు ఎందుకు ఇంతగా శ్రమించారు? ప్రాణాలను సయితం పణంగా పెట్టి ఎందుకు ఆమెకు ఇంతటి అఖండ విజయాన్ని సాధించిపెట్టారు?

పరిటాల సునీత కేవలం ఒక తెలుగుదేశం పార్టీ సభ్యురాలు మాత్రమే కాదు. తిరుగుబాటు తమ వేదాంతంగా పోరాటం తమ ఊపిరిగా జీవించిన పరిటాల కుటుంబంలో ఆమె ఒక సభ్యురాలు.

ఆమె పెనుకొండ ప్రజలు నిలబెట్టుకున్న ప్రతిష్ట ! అంతేకాదు. పెనుకొండ ప్రజల ఆత్మగౌరవానికి ఆమె ఒక ఆనవాలు !

దాదాపు నాలుగున్నర దశాబ్దాలుగా పరిటాల కుటుంబం కొనసాగిస్తూ వస్తున్న పోరాట వారసత్వానికి సునీత కేవలం ఒక ప్రతీక !

పరిటాల సునీత ఘనవిజయం కేవలం పరిటాల కుటుంబం చేసిన త్యాగాల పట్ల ప్రజలందరూ కలిసి అర్పించిన కృతజ్ఞతల నీరాజనం !

పరిటాల సునీత గురించి తెలుసుకోవాలంటే ఆమె భర్త పరిటాల

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1374**

* * *